సమావేశంలో పాల్గొన్న బ్యాంకర్లు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి)

# 'అనంత'మైన నిర్లక్ష్యం

◆ అభివృద్ధి.. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే.. ◆ ప్రాజెక్టు పనుల్లో పురోగతి శూన్యం
◆ నేడు 'అనంత'కు చేరనున్న సిపిఎం ప్రజా రక్షణభేరి యాత్ర

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లా అభివృద్ధి పట్ల పాలకుల అంతులేని నిర్లక్ష్యం నెలకొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఈ ప్రాంతాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. దీంతో ఇప్పటికీ కరువు, వలసలు, రైతు ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్నికలకు ముందు అధికార, ప్రతిపక్ష పార్టీలు పెద్దఎత్తున హామీలివ్వడం, అధికారంలోకి వస్తూనే వాటి అమలు గురించి చర్యలు చేపట్టకపోవడంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

**పడకేసిన ప్రాజెక్టులు**

వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన అనంతపురం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల్లో పురోగతి పూర్తిగా పడకేసింది. హంద్రీనీవా ప్రాజెక్టును 3800 క్యూసెక్కుల నుంచి ఆరు వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యానికి పెంచుతామని వైసిపి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే ప్రకటించారు. ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత జరిపిన తొలి పర్యటన 2019 అక్టోబరు 10వ తేదీన హామీనిచ్చారు. ఈ మేరకు ఆర వేల కోట్ల రూపాయలతో టెండర్లు సైతం పిలిచారు. ఇప్పటికీ పనులు మొదలవ్వలేదు. ఇక అంతకుమునుపే పురోగతిలోనున్న భైరవానితిప్ప ఎత్తిపోతల పథకాన్ని 60 రోజుల్లో పూర్తి చేస్తామని 2021 జులై 8వ తేదీన హామీనిచ్చారు. ఇందుకు సంబంధించి ఇప్పటికీ భూసేకరణయే పూర్తవలేదు. పేరూరు ఎత్తిపోతల పథకం పనుల పరిస్థితి అదే రకంగా ఉంది. ఇక తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులు 2008లో ప్రారంభమయ్యాయి. రూ.400 కోట్లతో చేపట్టిన పనుల్లో రూ.300 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. తక్కిన పనులు పూర్తవలేదు. అర్థాంతరంగా పనులు ఆగిపోవడంతో గట్లు బలహీనపడ్డాయి. ఎప్పుడు ఎక్కడ గండపడుతుందోనని అధికారులు బిక్కుబిక్కు మంటున్నారు. పూర్తి స్థాయి సామర్థ్యంతో నీటిని తీసుకోలేకపోతున్నారు. ఇలా అనేక సంవత్సరాలుగా ప్రధానమైన ప్రాజెక్టుల పురోగతి సాగుతోంది. బొమ్మనహాల్ మండలం నేమకల్లులో కుదురేముఖ్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు 2012లో ఒప్పందం జరిగితే ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇది ఏర్పాటై ఉంటే ప్రత్యక్షంగా మూడు వేల మందికి ఉపాధి లభించి ఉండేది. ఈ పాలకులు ఈ ప్రాజెక్టు ఊసే ఎత్తకపోవడం గమనార్హం.

పూర్తి కాకుండా ఆగిన హంద్రీనీవా కాలువ పనులు

**కేంద్ర ప్రాజెక్టుల పరిస్థితి మరింత అధ్వానం**

రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తవ లేదు. కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చేస్తామని ప్రకటించారు. దీన్ని 2018లో ప్రారంభించారు. కాని ఇప్పటికీ అద్దె క్యాంపస్‌ల్లోనే తరగతులు నడుస్తున్నాయి. అరొకర నిధులు కేటాయింపులతోనే సరిపోతోంది. ఇక బెల్, నాసన్ పనులు పూర్తవలేదు. నత్తనడకన నడుస్తున్నాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి మూడు సంవత్సరాలకు రూ.150 కోట్లు మంజూరు చేసి ఆ తరువాత నిలిపివేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ వస్తోంది.

నేటి నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లా సిపిఎం ప్రజారక్షణభేరియాత్ర సాగనుంది ఇలా..

| తేది | ప్రాంతం | సమయం |
|---|---|---|
| 1-11-23 | తాడిపత్రి | సా॥4-30గం॥ |
| | గుత్తి | రా॥6-30గం॥ |
| 2-11-23 | పామిడి | ఉ॥9గం॥ |
| | అనంతపురం | ఉ॥10-30గం॥ |
| | రాప్తాడు | మ॥12గం॥ |
| | పెనుకొండ | మ॥1గం॥ |
| | హిందూపురం | సా॥5గం॥ |
| | పుట్టపర్తి | రాత్రికి |
| 3-11-23 | నల్లమాడ | ఉ॥9గం॥ |
| | కదిరి | ఉ॥11గం॥ |

'మధ్యాహ్నం కదిరి నుంచి మలకలచెరువు మీదుగా అన్నమయ్య జిల్లాలోకి యాత్ర ప్రవేశిస్తుంది'.

**నేటి నుంచి సిపిఎం ప్రజారక్షణ భేరి**

అసమానతల్లేని అభివృద్ధికై ప్రజారక్షణ భేరి యాత్రను సిపిఎం చేపట్టింది. అక్టోబరు 30వ తేదీన కర్నూలు జిల్లాలో యాత్ర ప్రారంభం అయ్యింది. కడప మీదుగా బుధవారం నాడు అనంతపురం జిల్లాకు చేరుకోనుంది. సాయంత్రం 4.30 గంటలకు తాడిపత్రి పట్టణానికి చేరుకోగా, 6.30 గంటలకు గుత్తి పట్టణానికి చేరుకుంటుంది. రాత్రి బస అనంతరం 2వ తేదీన ఉదయం పామిడి, అనంతపురం నగరాల్లో యాత్ర కొనసాగనుంది. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ, హిందూపురం మీదుగా రాత్రికి పుట్టపర్తికి చేరుకుంటుంది. రాత్రి బస అనంతరం నవంబర్ మూడవ తేదీన పుట్టపర్తి నుంచి బయలుదేరి నల్లమాడ మీదుగా కదిరి పట్టణానికి చేరుకోనుంది. ఆరోజు మధ్యాహ్నం యాత్ర అన్నమయ్య జిల్లాలలోకి ప్రవేశించనుంది. రాయలసీమ వ్యాప్తంగా సాగుతున్న ఈ యాత్రలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డిలతోపాటు అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో సిపిఎం నాయకులు పాల్గొననున్నారు.

## బ్యాంకర్లు లక్ష్యాలను చేరుకోవాలి

కలెక్టర్ ఎం.గౌతమి

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

జన్ సురక్ష క్యాంపెయిన్, ఘర్ ఘర్ కెసిసి అభయాన్, జగనన్న తోడు కింద 8వ విడత రుణాల మంజూరు, పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం నాడు అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జన్ సురక్ష క్యాంపెయిన్‌ను అక్టోబర్ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు మూడు నెలల పాటు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజెజెబివై) కింద రెండవ విడతలో జిల్లాకు 24,146 మందికి బీమా చేయించాలని లక్ష్యం విధించగా, అక్టోబర్ 27వ తేదీ వరకు 2,249 మందికి చేసినట్లు చెప్పారు. ఆయా బ్యాంకులు వాటికి కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా క్యాంపెయిన్ చేపట్టి సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జగనన్న తోడు, పీఎంస్వానిధి పథకం కింద 8వ దశలో డీఆర్డీఏ పరిధిలో 12,309 మంది లబ్ధిదారులకు, మెప్మా పరిధిలో అర్హులైన 6,289 మంది వీధి విక్రేతలకు రుణాలను మంజూరు చేసి నెల రోజుల్లోగా లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ (పీకేసిసి) రుణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా, ఇప్పటివరకు 14,504 దరఖాస్తులను బ్యాంకులకు పంపించగా, అర్హులైన రైతులకు రుణాలను సకాలంలో మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్డీఎం సత్యరాజ్, నాబార్డ్ ఏడీఎం అనురాధ, ఎడిసిసి బ్యాంకు సిఈవో సురేఖారాణి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, డీఎల్డీఏ ఓబులమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఏఎల్డీవో మానసశ్వేత పాల్గొన్నారు.

**ఈవీఎంల పరిశీలన**

అనంతపురం నగరంలోని పాత ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎం గోడౌన్లో మంగళవారం నాడు ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎం.గౌతమి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ సూపర్వైజర్ రవీంద్ర, డీపీవో ప్రభాకర్ రావు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ కనకరాజు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నేడు గుంతకల్లులో జగనన్నకు చెబుదాం**

మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని గుంతకల్లులో బుధవారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. గుంతకల్లులోని టిటిడి కళ్యాణమండపంలో బుధవారం ఉదయం 10:00 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యలపై అధికారులకు వినతులు అందజేయాలన్నారు.

నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

### నేర సమీక్షలో ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

**ప్రజాశక్తి-అనంతపురం క్రైం**

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు పోలీసు వ్యవస్థ తీవ్రంగా శ్రమించాలని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఐ, ఆ పై స్థాయి అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించే దిశగా సంబంధిత శాఖతో కలిసి పని చేయాలన్నారు. 18 ఏళ్లలోపు ఉన్న పిల్లలు విద్యాసంస్థల్లో ఉండేలా కృషి చేయాలన్నారు. అలాగే రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చర్యలు ఉండాలని, కేసులు వీగిపోకుండా చూడాలని ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత, సమస్యాత్మక ప్రాంతాల్లో అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లకు తావులేకుండా చూడాలన్నారు. కిందిస్థాయి మట్కా బీటర్ నుంచి నిర్వాహకుల వరకూ ఎవరినీ వదలొద్దన్నారు. గంజాయి నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ (సెబ్), ఎ.హనుమంతు (ఏఆర్), డీఎస్పీలు ప్రసాదరెడ్డి, ఆంథోనప్ప, బి.శ్రీనివాసులు, శివారెడ్డి, సీఎం గంగయ్య, యు.నరసింగప్ప, డీపీఓ ఏఓ శంకర్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## 'మేరా దేశ్..మేరా మట్టి' ముగింపు వేడుకల్లో జిల్లా యువత

**అనంతపురం :** భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన మేరా దేశ్, మేరా మట్టి ముగింపు వేడుకల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన యువత పాల్గొంది. ఈ కార్యక్రమంలో అనంతపురం, సత్యసాయి జిల్లాల మేరీ మట్టి మేరా దేష్ నోడల్ ఆఫీసర్లు బిసాటి భరత్, బిసాటి జీవన్‌కుమార్, సుంకర రమేష్, కె.జయమారుతి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు వై.పవన్, తుకారాం, నందిత, గణేష్, కీర్తి, నెహ్రూ యువకేంద్రం జాతీయ యువ కార్యకర్తలు, ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రీ రిపబ్లిక్ పరేడ్‌కు జెఎన్‌టియు విద్యార్థులు

**ప్రజాశక్తి-అనంతపురం**

దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ప్రీ రిపబ్లిక్ పరేడ్‌కు ముగ్గురు జెఎన్‌టియు విద్యార్థులు ఎంపికైనట్లు ఉపకులపతి రంగజనార్ధన తెలిపారు. మంగళవారం స్థానిక జెఎన్‌టియు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రీ రిపబ్లిక్ పరేడే క్యాంపు కోసం యూనివర్సిటీ స్థాయి ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలో అనంతపురం జెఎన్‌టియు నుంచి ముగ్గురు అమ్మాయిలు ఎంపికైనట్లు తెలిపారు. సేక్సన అంజుమ్ వై.యామిని, కలికిరి ఇంజినీరింగ్ కళాశాల నుంచి డివివిఎస్ చరిత అనే అమ్మాయి ఎంపికైంది. ఎంపికైన అమ్మాయిలు దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1 నుంచి 31వతేదీ వరకూ ప్రీ ఆర్.డి. (ప్రీ రిపబ్లిక్ పేరేడ్ డే) క్యాంపులో పాల్గొంటారని తెలిపారు. అక్కడ ఎంపికైన విద్యార్థులు జనవరి 26న జరిగే రిపబ్లిక్ పేరేడ్ డే క్యాంపునకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ ఎంపికల్లో సెలెక్టు అయిన విద్యార్థులను యూనివర్సిటీ ఉపకులపతి జి.రంగజనార్ధన, రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ వి.సుమలత, వైస్ కళాశాల ప్రిన్సిపల్ ఇ.అరుణకాంతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్.శారద, జి.మమత, డి.విష్ణువర్ధన్, దిలీప్ కుమార్, ఇతర కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, యూనివర్శిటీ డైరెక్టర్లు ఇ.కేశవరెడ్డి, పి.సుజాత, వి.బి.చిత్ర, ఎ.సురేష్‌బాబు, జి.వి.సుబ్బారెడ్డి, బి.దుర్గాప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇ.అరుణకాంతి, హాస్టల్ మేనేజర్ టి.బాలనరసయ్య, బి.చంద్రమోహన్‌రెడ్డి, కె.మాధవి, టి.నారాయణరెడ్డి, జి.మమత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శారద, ఎం.రామశేఖర్‌రెడ్డి, డి.విష్ణువర్ధన్, దిలీప్‌కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పరేడ్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న జెఎన్‌టియు సిబ్బంది

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి

## జిల్లాలో విస్తృతంగా జగనన్న ఆరోగ్య సురక్ష

కలెక్టర్ ఎం.గౌతమి

**ప్రజాశక్తి-అనంతపురం**

జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గౌతమి తెలిపారు. మంగళవారం నాడు అనంతపురం నగరంలోని శ్రీనివాసనగర్ యుపిహెచ్‌సి వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 392 జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పూర్తి చేశామన్నారు. ఆరోగ్య సమస్యలపై ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరాల నిర్వహణలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించామన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా, వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, ఆర్డీవో గ్రంధి శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డా॥ఈబీ.దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, అదనపు కమిషనర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

## ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు నడపాలి

### ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆంథోని

**ప్రజాశక్తి-అనంతపురం**

మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్‌డి సుమంత్ ఆర్.ఆంథోని

ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల వేళల్లో మార్పులు తీసుకురావాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆంథోని సూచించారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జిల్లాలోని డిపో మేనేజర్లు, డిపో ట్రాఫిక్ ఇన్‌ఛార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బస్ సర్వీసు పనితీరును తెలుసుకోవడంతోపాటు సెక్టర్ వారీగా పని తీరు బాగా లేని సర్వీసులను రీషెడ్యూల్ చేయాలని సూచించారు. అలాగే ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా కార్గోలో డోర్ డెలివరీ సదుపాయం తీసుకొచ్చామన్నారు. దీనిపై ప్రచారం చేయాలన్నారు. కార్గో బుక్ చేసినప్పుడు డోర్ డెలివరీతో కలిపి బుక్ చేస్తే ఆ పార్సిల్‌ను ఇంటి వద్దకే తక్కువ ఖర్చుతో అందజేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలు జరుగు ప్రదేశాలను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీఎం రమేష్‌బాబు, డిప్యూటీ సిఎంఇ మోహన్‌కుమార్, డిపో మేనేజర్లు నాగభూపాల్, శంకర్, రామచంద్ర, సురేష్‌కుమార్, నారాయణస్వామి, ట్రాఫిక్ ఇన్‌ఛార్జిలు రమణమ్మ, ప్రసాద్, ఆర్.ఎం.ఆఫీస్ ఎస్‌టిఐ నాగర్జున, ఎఎంఎఫ్ సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలపై టిడిపి శ్రేణుల సంబరాలు

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

టిడిపి అధినేత చంద్రబాబు జైలు నుంచి విడుదల కావడంతో జిల్లావ్యాప్తంగా టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. 52 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే మంగళవారం మధ్యంతర బెయిలు ఇస్తూ హైకోర్టు తీర్పు వెలువడినప్పటి నుంచి టిడిపి శ్రేణులు ఆనందంలో తేలిపోయారు. టిడిపి జిల్లా కార్యాలయంలో మిఠాయిలు పంచుకుంటూ, బాణాసంచా పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. జై చంద్రబాబు నినాదాలతో హోరేత్తించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రమణ్యం, రాష్ట్ర నాయకులు ఆదినారాయణ, దేవళ్ల మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, నగర మాజీ మేయర్ స్వరూప, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మొద్దీన్, రాష్ట్ర నాయకురాలు శివబాల, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, తేజశ్విణి, ఆదెన్న తదితరులు హాజరై సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రమణ్యం మాట్లాడుతూ న్యాయవ్యవస్థలపై టిడిపికి ఎంతో నమ్మకం ఉందన్నారు.ని రాదారమైన ఆరోపణలతో జైలులో పెట్టారని తెలిపారు. మధ్యంతర బైలు రావడం శుభపరిణామం అన్నారు. ఆ తర్వాత సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న క్వాష్ పిటిషన్ తీర్పు కూడా త్వరలోనే రాబోతోందన్నారు. అధినేత విడుదల కావడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ కార్యాలయం ఎదుట

గార్లదిన్నెలో సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. సాయంత్రం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అక్కడే బాణాసంచా పేల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్.నాగరాజు, బంగినాగ, అజీజ్, ముక్తియార్, జేయం.బాషా, విజయశ్రీరెడ్డి, జానకి, సూధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ

**ప్రజాశక్తి -అనంతపురం క్రైం**

పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి పోలీసులు నగరంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్ ఎన్ అమ్మిరెడ్డి, ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ నేతృత్వంలో చేపట్టిన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ నుంచి ప్రారంభమై వై.జంక్షన్, సప్తగిరి, రాజీవ్ సర్కిళ్ల మీదుగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ సప్తగిరి సర్కిల్ లోని పోలీసు అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు. అనంతరం క్లాక్‌టవర్ వద్ద మానవహారంగా ఏర్పడి పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం డీఐజీ, ఎస్పీ అమరవీరుల త్యాగాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు డీఎస్పీలు సీఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

**తాడిపత్రి రూరల్ :** పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని డీఎస్పీ గంగయ్య అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అనంతపురం ప్రధాన రహదారి నుంచి ఆటోనగర్ వరకూ విద్యార్థులతో కలిసి 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ హమీద్‌ఖాన్, రూరల్ సీఐ రమాకాంత్‌రెడ్డి, ఎస్ఐ గౌసమహమ్మద్, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల

అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న డిఐజి అమ్మిరెడ్డి, ఎస్పీ అన్బురాజన్

సభ్యులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

**పుట్లూరు :** పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మంగళవారం కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ హనుమంతు, హెడ్ కానిస్టేబుల్ చంద్ర, కానిస్టేబుల్ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## పని సర్దుబాటు నుంచి మినహాయించాలి

డిఇఓకు ఎస్‌టియు నేతల వినతి

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

2023 జూన్‌లో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్ అంగ్లీష్ టీచర్ల రిలీవ్ చేయడం కోసం వారి స్థానాలకు అర్హతలున్న ఎస్‌జిటిలను పని సర్దుబాటు చేసి బదిలీ ఉత్తర్వులు పొందిన స్కూల్ అసిస్టెంట్లను వెంటనే వారి స్థానాలకు పంపాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.సూర్యుడు, ఎన్.రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం

డిఇఓకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్‌టియు నేతలు

డిఇఓ నాగరాజును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని సర్దుబాటులో అనేక అసంబద్ధాలు చోటు చేసుకున్నాయని, వాటిని సమగ్రంగా పరిశీలించి సరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్లు రామాంజినేయులు, కృష్ణమోహన్, ఫణిభూషణ్, సూర్యనారాయణగౌడ్, జయరాములు, కిషోర్, విరుపాక్షి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



# ఉపాధ్యాయులపై చులకనభావం తగదు

## నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**ప్రజాశక్తి-అనంతపురం క్రైం**

ఉపాధ్యాయులంటే ప్రభుత్వానికి చులకన భావం ఎక్కువైందని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికష్ణ, మాగంటి శ్రీనివాసరావులు మంగళవారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. మరుగుదొడ్లను శుభ్రం చేయించడం దగ్గర నుంచి టోఫెల్ వరకూ అన్నీ చేయాలని చెప్పడం చూస్తుంటే ఉపాధ్యాయులను బానిసలుగా చూస్తున్నారన్న భావన కలుగుతోందన్నారు. జాబ్‌చార్ట్ అనేది లేకుండా అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్న అంశాలపై కాకుండా రోజుకో కొత్త విధానం తీసుకొస్తున్నారన్నారు. అదనపు ఉపాధ్యాయులను కేటాయించకుండా అన్ని పనులకూ ఉపాధ్యాయులనే వినియోగిస్తూ హింసకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టోఫెల్ బోధనకు సుశిక్షితులైన ఆంగ్ల ఉపాధ్యాయులను నియమించకుండా సబ్జెక్టు ఉపాధ్యాయులే బోధించాలని వారిపై అదనపు భారం మోపడం సమంజసం కాదన్నారు. ఇలాంటి అస్తవ్యస్త నిర్ణయాలతో ఉపాధ్యాయులను వేధిస్తూ ఉంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇకనైనా ఉపాధ్యాయులపై వేధింపులు మాని ఒక సుహృద్భావ వాతావరణంలో విద్యావ్యవస్థ ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు కుంభావత్ వందన

**ప్రజాశక్తి-అనంతపురం**

పరేడ్‌కు ఎంపికైన విద్యార్థిని వందనతో ఎస్ఎస్‌బిఎన్ సిబ్బంది

నవంబర్ 1వ తేదీన ఉంచి 10వ తేదీ వరకూ విజయవాడలోని ప్రతిష్టాత్మక కెఎల్ యూనివర్శిటీలో 8 రాష్ట్రాల నుంచి ఎంపికైన ఎన్ఎస్ఎస్ వలంటీర్ల వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు అనంతపురం ఎస్-ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం ఎంపిసి చదువుతున్న విద్యార్థిని కుంభావత్ వందన ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రభాకర్‌రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ రిపబ్లిక్ డే క్యాంపులో జరిగే పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఢిల్లీలో రాష్ట్రపతి ముందు జరిగే 2024 జనవరి 26 రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనే సువర్ణ అవకాశం దక్కుతుందన్నారు. బాగా కష్టపడి మన కళాశాల పేరును దేశస్థాయిలో ఇనుమడింపజేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్.1 ప్రోగ్రాం ఆఫీసర్ నగరూరు రసూల్ తెలిపారు. విద్యార్థినిని అభినందించిన వారిలో కళాశాల కార్యదర్శి కె.నిర్మలమ్మ, కళాశాల అధ్యక్షులు పీవీ.రమణారెడ్డి, గవర్నింగ్ బాడీ సభ్యులు డాక్టర్ ఎం.రవీంద్ర, ఎర్రిస్వామి, కళాశాల అధ్యాపకుల బృందం, నాన్ టీచింగ్ బృందం అభినందించారు.

# సంక్షేమంతో ప్రజల గుండెల్లో సుస్థిరం

## ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**ప్రజాశక్తి-నార్పల**

వైసిపి అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని నింపుకున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని గ్రామ సచివాలయం-2 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలతో పని లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎన్నిక ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలుపుకున్న సీఎం జగనన్నను వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, నిట్టూరు రఘునాథరెడ్డి, నాగేశ్వరరావు, నాగరత్నమ్మ, మిద్దె కుళ్లాయప్ప, వెంకటలక్ష్మి, సుప్రియ, శ్రీరాములు, సాబీరా, కేశవరెడ్డి, దాడితోట బాషా, నాగలింగారెడ్డి, అమీర్‌బాషా, శివయ్య, ఖాదర్ వలీఖాన్, రఘువీరారెడ్డి, భాస్కర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, సత్యనారాయణ, నరసింహులు, తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఒ దివాకర్, విఆర్‌ఒలు, పంచాయతీ కార్యదర్శులు అశ్వర్థనాయుడు, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాలు

**ఆత్మకూరు :** మండల పరిధిలోని తలుపురు గ్రామంలో వ్యవసాయ అధికారిణి సుచరిత, ఎఇఒ సుజిత ఆధ్వర్యంలో మంగళవారం పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. గ్రామంలోని రైతు గోపాల్, బొలికొంగ పొలాల్లో పంటకోత ప్రయోగాలు నిర్వహించగా 0.950, 1.200 గ్రాముల దిగుబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మీనారాయణరెడ్డి, బి.ఓబులేసు, ఎంపిటిసి ఓబులేసు, ఎంపిఇఒ భారతి, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా గఫూర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫ్రెషర్స్ డే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం :** నగరంలోని డాక్టర్ కెఎస్ఎ ఆర్.గఫూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ హాస్పిటల్స్‌లో మంగళవారం మొట్టమొదటిసారిగా పారా మెడికల్ కోర్సుల ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి డాక్టర్ కెఎస్ఎ ఆర్.గఫూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్స్ ఛైర్మన్ కెఎస్ అబ్దుల్ రజాక్‌గఫూర్, ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎకెఎస్ ఫయాజ్‌బాషా ముఖ్య అతిథిలుగా హాజరై విద్యార్థులకు కోర్సుల ప్రాముఖ్యతను వివరించారు. రాబోయే రోజుల్లో ఈ కోర్సులు చేసిన వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్షద్ అయాబ్, డాక్టర్ మూసాఅలీరజా, మల్లికార్జునయాదవ్, మేనేజర్ మహమ్మద్ జీలన్ రజా, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌కు సన్మానం

**అనంతపురం :** స్థానిక జెఎన్‌టియులో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రాఘవరెడ్డి పదవీ విరమణ సందర్భంగా విసి రంగజనార్ధన మంగళవారం తన ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, ఎం.రామశేఖర్‌రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ మధుసూధనరెడ్డి, బి.దుర్గాప్రసాద్, ఎఆర్‌లు ఎస్.నాగభూషణం, మురళీమోహన్, జనార్ధన్‌రెడ్డి, రాఘవేంద్ర, రాజేష్, నరేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో 'నలంద' విద్యార్థి ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న నలంద కళాశాల సిబ్బంది

**అనంతపురం :** రాష్ట్రస్థాయి జూడో అండర్-14, 17, 19 టోర్నమెంట్ చాంపియన్ షిప్ పోటీల్లో నలంద జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎస్ఎండి సాహుల్‌హుల్ బంగారు పతకం సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఎం.ఖాజీబాబు, పీడీ ఎవి.రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28, 29, 30వ తేదీల్లో చిగిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

# బస్సుయాత్రను జయప్రదం చేయాలి

**ప్రజాశక్తి-గుత్తి**

గుత్తిలో కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణభేరి రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని దాసరి కాలనీలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం బస్సుయాత్ర గుత్తికి చేరుకుంటుందని చెప్పారు. రాజీవ్ గాంధీ సర్కిల్ నుంచి గాంధీ కూడలి వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. గాంధీచౌక్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. అలాగే నవంబర్ 15న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

**పుట్లూరు :** లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్ష భేరి బస్సుయాత్ర విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సుయాత్ర కర్నూలు నుంచి బుధవారం సాయంత్రం జిల్లాలోని తాడిపత్రికి చేరుకుంటుందన్నారు. ఈ యాత్రలో రైతులు, కూలీలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, రైతుసంఘం మండల కార్యదర్శి జి.వెంకట్‌చౌదరి, మండల నాయకులు టి.పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, రైతులు రామచంద్రారెడ్డి, కంబగిరి వెంకట్‌రాముడు, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాలో శాంతిని నెలకొల్పాలి

## విశ్రాంత ప్రిన్సిపల్ రామకృష్ణనాయుడు

**ప్రజాశక్తి-గుంతకల్లు**

మాట్లాడుతున్న విశ్రాంత ప్రిన్సిపల్ రామకృష్ణనాయుడు

పాలస్తీనాపై దాడులు ఆపి శాంతిని నెలకొల్పాలని విశ్రాంత ప్రిన్సిపల్ రామకృష్ణనాయుడు కోరారు. మంగళవారం స్థానిక శ్రీశంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలోని సీ.జే.రావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పాలస్తీనాలో శాంతి కోసం సంఘీభావ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపి శాంతిని నెలకొల్పాలని, గాజాపై ఇజ్రాయిల్ సాగించిన దాష్టీకాన్ని ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. పాలస్తీనా స్వాతంత్ర్య పోరాటానికి మద్దతు తెలపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. యుద్ధంతో విధ్వంసం తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పాలస్తీనా స్వతంత్ర రాజ్యాంగం ఏర్పాటు చేయడమే పరిష్కారమన్నారు. సిజె.రావు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కసాపురం రమేష్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి లక్ష్యంగా ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాల్ మాట్లాడుతూ రావణకాష్టంగా మారిన ఇజ్రాయిల్ పాలస్తీనా వివాదానికి ముగింపు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో సిజె.రావు విజ్ఞాన కేంద్రం కో కన్వీనర్ చొక్కా సునీల్, డివైఎఫ్ఐ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు ప్రతాప్, అధ్యాపకులు బసెట్టి క్రిష్టయ్య, పి.శ్రీనివాసులు, డి.వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బమ్మ, కురుపాటి రాకేష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించాలి

## కౌన్సిల్ మీట్‌లో సభ్యుల డిమాండ్

**ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్**

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

పురపాలక సంఘం పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలువురు కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిల్ప ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముందుగా హెచ్ఎల్‌సి కెనాల్ నుంచి కణేకల్ వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు నీటి పంపింగ్ విషయంపై కౌన్సిలర్లు గోవిందరాజులు, ఫక్రుద్దీన్ పద్మజ, లక్ష్మి ప్రశ్నించారు. తగిన చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి డిఇ సురేష్ సమాధానం ఇచ్చారు. పురపాలక సంఘం పరిధిలో చేసిన పలు పనులకు సంబంధించి రెండేళ్లవుతున్నప్పటికీ బిల్లులు చెల్లించలేదని కౌన్సిలర్లు ఫక్రుద్దీన్, శ్రీనివాసులురెడ్డి, ప్రశాంతి, అజయ్ నిలదీశారు. అందరికీ పనులు కేటాయించామని, మళ్లీ పనుల విషయం లేవనెత్తుతున్నారంటూ ఛైర్‌పర్సన్ శిల్ప అసహనం వ్యక్తం చేశారు. దీంతో కౌన్సిలర్లు ఏ వార్డులకు ఎన్ని లక్షల పనులు మంజూరు చేశారో చెప్పాలంటూ కౌన్సిలర్లు మూకుమ్మడిగా నిలదీశారు. సమావేశంలో కమిషనర్ దివాకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ లు శ్రీనివాసులు, వలి బాషా, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న మాంటిస్సోరి సిబ్బంది

## డ్రాయింగ్ పోటీల్లో 'మాంటిస్సోరి' ప్రతిభ

**అనంతపురం :** స్థానిక సంఘమేష్ నగర్‌లోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో డ్రాయింగ్, కాలిగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరచి బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను కైవశం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఔరంగాబాద్, కళాభారతి చైల్డ్ ఆర్ట్ అసోసియేషన్ వారు దేశవ్యాప్తంగా డ్రాయింగ్, కాలిగ్రఫీ పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మాంటిస్సోరి విద్యార్థులు డ్రాయింగ్‌లో హృతిక్, నైనికా, ఉదయ్, శ్రావ్య, తీర్థశ్రీ, కాలిగ్రఫీ పోటీల్లో మోక్షిత్, మోక్షిత్ సాయి విజేతలుగా నిలిచి బంగారు పతకాలు, ప్రశంస పత్రాలు కైవశం చేసుకున్నట్లు తెలిపారు. తమ విద్యార్థులు విద్యలోనే కాకుండా డ్రాయింగ్, కాలిగ్రఫీ, వ్యాచరచన పోటీల్లో ప్రతిభ చూపి నేషనల్ యాక్టీవ్ స్కూలు అవార్డును చేజిక్కించుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపల్ పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు : ఎంపిడిఒ

**ప్రజాశక్తి-కుందుర్పి**

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటనాయుడు

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఒ వెంకటనాయుడు హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎంపిడిం కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు సక్రమంగా అందించాలన్నారు. అయితే కొంతమంది అధికారులు సమగ్రమైన సమాచారం లేకపోవడం, గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసి గొంగలి అక్కడే అన్న చందంగా ముందుకు సాగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. కావున అధికారులు నిర్లక్ష్యం వీడి పంచాయతీల్లో జగనన్న ఇళ్లు, సచివాలయాలు, తదితర భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ మారుతి, పిఆర్ ఇంజినీర్ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మన శ్రీరామిరెడ్డికి సన్మానం

**శింగనమల :** శింగనమల మండలం ఈస్ట్ నరసాపురంలో డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డిని నాగులగుడ్డం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. తాము అడిగిన వెంటనే తమ కుటుంబాన్ని గుర్తించి వరకూటి ప్రభావతికి పోస్టు కేటాయించినందుకు సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ వెంకటరమణ, వైసిపి నాయకులు వెన్నపూస రామకృష్ణారెడ్డి, శింగనమల సూరియాదవ్, గోపాల్‌రెడ్డి, శరత్‌రెడ్డి, డీలర్ ఆది, వరకూటి ప్రభాకర్, జయకృష్ణ, రాజశేఖర్, రవి, ఆటో ఆది, పవన్, డ్యానియేలు, గణేష్, సురేష్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు ఘోరాలు

## ఆముదం మొక్కలు తిని 15 గొర్రెలు మృతి

మృతిచెందిన గొర్రెలు

**బెలుగుప్ప :** మండల పరిధిలోని యలగలవంక గ్రామానికి చెందిన గొర్ల కాపరి బోయ రమేష్‌కు చెందిన 15 గొర్రెలు ఆముదం మొక్కలు తిని మృతిచెందాయి. వివరాల్లోకి వెళ్తే.. రమేష్ రోజూమారితే గొర్రెల మందను మేతకు తీసుకెళ్లాడు. మేత మేస్తుంగా జీవాలు పొలంలో ఉన్న ఆముదం మొక్కలను తిన్నాయి. దీంతో గొర్రెలు అస్వస్థతకు గురయ్యాయి. గమణించిన కాపరి వెంటనే పశువైద్యాధికారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బెలుగుప్ప పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అస్వస్థతతో ఉన్న గొర్రెలకు చికిత్స చేశారు. అయినప్పటికీ విష తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల 15 గొర్రెలు మృతిచెందాడు. చనిపోయిన గొర్రెలకు శవ పరీక్షలు నిర్వహించారు. మృతిచెందిన గొర్రెల విలువ సుమారు రూ.2.50లక్షలు ఉంటుందని కాపరి రమేష్ వాపోయాడు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు

## 5న ఉచిత గుండె వైద్యశిబిరం

**గుంతకల్లు :** పట్టణంలోని సరోజినీనాయుడు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 5న ఉచిత గుండె వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర తెలిపారు. ఈమేరకు మంగళవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం ఆత్మీయ ట్రస్టు ఆధ్వర్యంలో అనంతపురానికి చెందిన మార్క్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ శంకరయ్య, ఉపాధ్యక్షుడు రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు సుధాకర్, రమేష్, సిద్ధయ్య, విశ్వేశ్వరబాబు, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 'ఆరోగ్య సురక్ష'

**బుక్కరాయసముద్రం :** మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం ముగిసింది. మండలవ్యాప్తంగా 16 సచివాలయాల్లో దాదాపు 6393 మందికి చికిత్స చేసినట్లు తెలిపారు. వీరిలో కొంతమందిని జనరల్ ఆసుపత్రికి అదనపు వైద్యం కోసం సిఫారసు చేశారు. కంటి వెలుగు కింద 1202కి చూసినట్లు తెలిపారు.

## ఇందిరాగాంధీకి నివాళి

**కళ్యాణదుర్గం :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాల ఎర్రిస్వామి, రామానాయడు, రాంభూపాల్‌రెడ్డి, తిమ్మప్ప, ఉదీప్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కోసమే జెసి సోదరుల తాపత్రయం : పెద్దారెడ్డి

**పెద్దవడుగూరు :** రాజకీయంగా తమ ఉనికి కోసం జెసి సోదరులు తాపత్రయ పడుతున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వెనుక భాగంలో ఏసీ గోదాం భవనం నిర్మానణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని కాబట్టి రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

**బెలుగుప్ప :** మిరుప పంటలలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఎపిఎంఐపి ఎపిఒ బేగం సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దుద్దేకుంట, గంగవరం, తీర్పు గ్రామాల్లో రైతులు సాగు చేసిన మిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఉద్యాన అధికారిణి ఎం.కృష్ణవేణి, ఆర్‌బికె అధికారులు, రైతు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన ఆహారం అందించాలి

వంటలను పరిశీలిస్తున్న లక్ష్మణకుమార్

**కళ్యాణదుర్గం :** విద్యార్థులకు అందజేసే ఆహారం పరిశుభ్రంగా ఉండటంతోపాటు పోషక విలువలతో ఇవ్వాలని ఫుడ్‌సేఫ్టీ అడ్వైజర్ కమిటీ సభ్యుడు లక్ష్మణ్‌కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అక్కడి పిల్లలకు ఆహారం, గుడ్లు, చికెన్ వంటివి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాకే మోహన్, ధనుంజయనాయక్, హనుమంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**ఉరవకొండ :** ఇటీవల కామెర్లతో మృతిచెందిన విడపనకల్ మండలం గడేకల్ గ్రామానికి చెందిన గొల్ల కర్ణుడు(37) కుటుంబానికి తక్షణ సాయంగా వైఎస్ఆర్ బీమా కింద రూ.10వేల ఆర్థికసాయాన్ని ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు. ప్రస్తుతం తక్షణ సాయం అందజేశామని, మిగతా 90వేలు త్వరలోనే అకౌంట్లో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సోమయ్య, బొబ్బిలి శిల్ప, వెల్ఫేర్ అసిస్టెంట్లు షేక్షావలి, లక్ష్మీదేవి, డిజిటల్ అసిస్టెంట్ విష్ణు, వాలంటీర్లు హేమంత్, కార్తీక్, మహేష్, మస్తాన్ ఉన్నారు.

## భూసర్వేలో అవినీతికి పాల్పడితే చర్యలు

మాట్లాడుతున్న తహశీల్దార్ విజయకుమారి

**కుందుర్పి :** భూ రీసర్వేలో రైతుల నుంచి ఎవరైనా డబ్బులు తీసుకుంటూ అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ విజయ కుమారి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని బెస్తరపల్లి, కరిగానపల్లి, నిజవల్లి, జంబుగుంపల గ్రామాల్లో భూ రీసర్వే జరుగుతోందన్నారు. అయితే ఆయా గ్రామాల్లో కొంతమంది అధికారులు, రైతుల నుంచి డబ్బులు తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న వీఆర్ఏ, వీఆర్వో, సర్వేయర్లకు డబ్బులు ఇస్తున్నామని సాక్షాదారాలతో తన వద్దకు వస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూ రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ కుళ్లాయప్ప పాల్గొన్నారు.

## అండగా నిలవడం అభినందనీయం

**అనంతపురం కార్పొరేషన్ :** రోడ్ ప్రమాదంలో మృతి చెందిన తోటి ఉద్యోగి కుటుంబానికి ఉద్యోగులు తోడుగా నిలవడం అభినందనీయమని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. నగరంలోని 38వ సచివాలయంలో సంక్షేమ సహాయకులుగా పనిచేస్తున్న సంజీవ్ రాయుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా తోటి ఉద్యోగులు అతని కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.1.24 లక్షల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఎంతో ఉన్నత భవిష్యత్ ఉన్న సచివాలయ ఉద్యోగి అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయ భాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి, కార్యదర్శి సంగం శ్రీనివాసులు,ఈఈ సూర్య నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదలపై టిడిపి శ్రేణుల హర్షం

**ప్రజాశక్తి-శింగనమల**

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్‌తో రావడంతో మంగళవారం అనంతపురంలోని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా టపాసులు పేలుస్తూ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి, నాయకులు అమ్మలదిన్నె శాలిని, చితంబరిదొర, చిదానందనాయుడు, గుత్తా ఆదినారాయణ, గుర్రం లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అలాగే టిడిపి అధినేత చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో మంగళవారం మండల కేంద్రంలో టిడిపి అనంతపురం అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ముందుగా అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాసూల చంద్రమోహన్, వెంకటేష్, బండి వెంకటనారాయణ, ముంతా వెంకటేష్, జడేజా, నన్నేసాబ్, గుర్రప్ప రాజశేఖర్, కొయ్యగూర పెద్దన్న, లోలూరు నారాయణస్వామి, మొండిపోగుల ఎర్రిస్వామి, చిన్నమట్లపొంది పుల్లయ్య, రమేష్, సుధాకర్, రమేష్, అంజి, హరి బాబు, మల్లి, శివపురం నగేష్, నల్లప్ప, ఆటో శ్రీనివాసులు, రాజశేఖర్, నారాయణస్వామి, గురుగుంట్ల నారాయణస్వామి, శివ, పెద్దన్న, సుదర్శన్‌నాయక్, దీప్లానాయక్, హనుమంతునాయక్, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

**నార్పల :** చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా టిడిపి కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట నరసానాయుడు, పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, రాఘవనాయుడు, చంద్రబాబు, జాఫర్, రాజన్న, వెంకట్ నారాయణమ్మ, పిఎల్ లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, పప్పూరు సత్తి, సుధాకర్, వెంకట్ నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామానాయుడు, రమణ, భార్గవ్, భూషణ, వేణు, నరేష్, విజయ్, కుళ్లాయప్ప, నాగేంద్ర, కేశవరెడ్డి, హరీష్, మహేష్, గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు

**గార్లదిన్నె :** చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై విడుదల కావడంతో మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు గేట్ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పాండు, బాలకృష్ణ, కొర్రపాటి శ్రీనివాసనాయుడు, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**పుట్లూరు :** చంద్రబాబుకు మధ్యంతర బెయిల్?తో టీడీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు సంబరాలు చేసుకున్నారు శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ బండారు శ్రావణి శ్రీ నివాసం వద్ద పాలాభిషేకం చేసి సంబరాలు

విలేకరులతో మాట్లాడుతున్న శింగనమల టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రావణిశ్రీ

బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్న మండలంలో పుట్లూరు ,కొండగారి కుంట ,కొండాపురం, కోమటికుంట్ల , తదితర గ్రామాలలో టీడీపీ నేతలు బాణాసంచి పేల్చి స్వీట్లు పంచి, సంబరాలు లో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గుత్తి :** చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడం పట్ల గుత్తిలో మంగళవారం టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో గాంధీ కూడలిలో బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ కన్వీనర్లు బర్ధివలి, రవిశంకర్ గౌడ్, టౌన్ బ్యాంక్ అధ్యక్షులు అబ్దుల్ జిలాన్, టిడిపి నాయకులు శ్రీకాంత్ చౌదరి, దిల్కాశీనా, వీరేష్, కష్ణ, శ్రీనివాస చౌదరి, కుమార్, ఎస్ఎం బాషా, గోరంట్ల నాగరాజు, అగ్గి రాముడు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణదుర్గం :** చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై విడుదల కావడంతో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక టీ సర్కిల్‌లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోరేపల్లిమల్లికార్జున, పాపంపల్లిరామాంజినేయులు, మారుతీచౌదరి, వైపీ.రమేష్, గోళ్ళ వెంకటేశులు, శ్రీనివాసరెడ్డి, సర్మస్ తదితరులు పాల్గొన్నారు.